

లింగ నిర్ధారణ ప్రకటనలపై కఠిన చర్యలు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

లింగ నిర్ధారణపై ఎటువంటి వాణిజ్య ప్రకటనలూ ఇవ్వరాదని, ఏవైనా ప్రైవేట్ ఆసుపత్రులు, ల్యాబొరేటరీలు, స్కానింగ్ సెంటర్లలో వాణిజ్య ప్రకటన ఇస్తే పిసి,పిఎన్‌డిటి చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరవు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ యాక్ట్ ను పటిష్టంగా అమలు చేయడంతో పాటు తప్పనిసరిగా జిల్లా అప్రాప్రియేట్ అథారిటీలో నమోదై సంబంధిత ఆసుపత్రులు చట్టంలోని సూచనలను ఖచ్చితంగా పాటించాలన్నారు. నిబంధనలను ఉల్లగింస్తే నిర్వాహకులకు రూ.50 వేల నుంచి లక్ష వరకు జరిమానా, మూడేళ్ల నుంచి ఐదేళ్ల జైలు శిక్ష విధిస్తామని తెలిపారు. జిల్లాలో ఎవరైనా అవకతవకలకు పాల్పడితే 1800-425-3365 నెంబర్‌కు తెలియజేయాలని సూచించారు.

భీమా లేని 'బీమా'

- అమలుకు నోచుకోని చంద్రన్న బీమా
- పెండింగులో వందలాది క్లైములు
- పెడచెవిన బాధిత కుటుంబాల వెతలు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు సాధారణ ప్రజానీకానికి సక్రమంగా అందడం లేదు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం అనే మాటే పక్కన పెట్టేశారు. సూపర్ సిక్స్ పథకాలు అంటూ ఎన్నికలకు ముందు ఊదరగొట్టిన చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు అధికారంలోకి వచ్చాక ఆ హామీల అమలు మాట ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. ఈ నేపథ్యంలోనే 'చంద్రన్న బీమా' పథకాన్ని అటకెక్కించారు. గత ప్రభుత్వంలో వైఎస్ఆర్ బీమా పేరుతో ఈ పథకం సక్రమంగా అమలు చేసేదని విమర్శలు ఉన్నాయి. ఇదే తరుణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం ఎన్నికల సభల్లో గత ప్రభుత్వ వైఫల్యాలను విమర్శిస్తూ చంద్రన్న బీమాను మళ్లీ అమలు చేస్తామని, రూ.5 లక్షల ఉన్న పరిహారాన్ని రూ.10 లక్షలకు పెంచి అందజేస్తామని చెప్పుకొచ్చారు. కానీ ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు గడుస్తున్నప్పటికీ నేటికీ చంద్రన్న బీమా పథకం అమలుకు ఎటువంటి కదలిక లేకపోవడంపై పలువురు బీమా బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ పథకాన్ని ప్రభుత్వం మళ్లీ అమలు చేయబోతోందని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ గతేడాది జూన్ లోనే అమరావతిలో ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశంలో చెప్పారు. కానీ నేటికీ ఈ పథకంపై స్పష్టత లేకపోవడం శోచనీయం.

చంద్రన్న బీమా పథకంలో భాగంగా 18-50 ఏళ్లలోపు వారు సహజ మరణం పొందితే రూ.లక్ష, ప్రమాదవశాత్తు మరణించినా, శాశ్వత వైకల్యం పొందినా రూ.5 లక్షలు చొప్పున



పరిహారం అందజేస్తారు. 51-70 ఏళ్ల లోపు వారు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.3 లక్షలు చొప్పున అందిస్తారు. ప్రమాదంలో పాక్షిక వైకల్యం పొందిన వారికి రూ.2.50 లక్షలు అందజేస్తారు. అయితే వ్యక్తి మృతి చెందిన తరువాత బాధిత కుటుంబానికి 30 రోజుల్లోగా అందాల్సి ఉంది. సహజ మరణం పొందిన వ్యక్తి వివరాలను 7 రోజులు, ప్రమాదాలకు గురైతే 15 రోజుల్లోపు సచివాలయాల్లో నమోదు చేయించాలి. బీమా సభ్యుడిగా ఉన్న వ్యక్తి చనిపోతే వెంటనే రూ.10 వేలు మట్టి ఖర్చుల కింద అందజేయాలి. మిగిలిన మొత్తాన్ని నామినీ వ్యక్తిగత బ్యాంకు ఖాతాకు జమ చేస్తారు.

అమలెప్పుడో స్పష్టత కరువు

చంద్రన్న బీమా పథకంలో భాగంగా ప్రమాదవశాత్తు మరణించిన వ్యక్తికి రూ.10 లక్షలు ఇస్తామని హామీకి కట్టుబడి ఉన్నామని గతేడాది ఆగస్టులో అధికారులతో జరిగిన సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు. కానీ ఈ పథకం ఎప్పటి నుంచి అమలు చేస్తారనే విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గతేడాది జూన్ నుంచి ఇప్పటి వరకు వందలాది క్లైములు పెండింగ్లో ఉన్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 5 వేల క్లైములు పెండింగ్లో ఉన్నట్లు సమాచారం. అయితే వీటిని ప్రభుత్వం నమోదు చేసుకోవడం లేదు. సహజ మరణం పొందినా, ప్రమాదవశాత్తు మరణించినా స్థానిక సచివాలయాల్లోనే సమాచారాన్ని సేకరిస్తున్నారు. కానీ ఎటువంటి బీమా పరిహారం అందడం లేదు. దీనిపై జిల్లా అధికారులను అడిగినా ప్రభుత్వం నుంచి ఎటువంటి ఉత్తర్వులు జారీ కాలేదని, విధి విధానాలు రూపొందిస్తున్నామని చెప్పుకొస్తున్నారు.

ఎదురు చూపులు

జిల్లాలో 2021-22లో 1764 క్లైములకు గాను 1410 సెటిల్ కాగా 354 ఇంకా పరిష్కారం కాలేదు. 2022-23లో 1750 క్లైములకు 1680 సెటిల్ కాగా 70 ఇంకా పరిష్కారం అవ్వలేదు. 2023-24 లో 1537 క్లైములకు 1052 సెటిల్ కాగా ఇంకా 485 పరిష్కారం కావాల్సి ఉంది. మొత్తంగా 2021 నుంచి గతేడాది జూన్ వరకు 4,336 సాధారణ మరణాలు జరగగా వీటిల్లో 3,786 సెటిల్ అయ్యాయి. ఇంకా 550 పరిష్కారం అవ్వాల్సి ఉంది. అలాగే ప్రమాద వశాత్తు 715 మంది మరణించగా 356 సెటిల్ అయ్యాయి. ఇంకా 359 క్లైములు పరిష్కారం అవ్వాల్సి ఉంది.

ఇలా నెలలు తరబడి క్లైములు పరిష్కారం కాకపోవడంతో బాధిత కుటుంబాలకు నేటికీ బీమా సొమ్ములు కోసం నిరీక్షణ తప్పడం లేదు. ఉదాహరణకు కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం గుడివాడకు చెందిన తోట లక్ష్మి 2023 డిసెంబర్ 23న, తొండంగి మండలం శ్రుంగవృక్షం గ్రామానికి చెందిన సుందర శివాజీ గతేడాది ఫిబ్రవరి 26న ప్రమాదవశాత్తు మరణించారు. వీరికి ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం నేటికీ అందలేదు. అలాగే కరప మండలం గొర్రిపూడి గ్రామానికి చెందిన గుత్తుల వరలక్ష్మి గతేడాది మార్చి 10న, కిర్లంపూడి మండలం ఎస్. తిమ్మాపురం గ్రామానికి చెందిన మొగిలి దుర్గయ్య గతేడాది మార్చి 4న సహజ మరణం పొందారు. రూ.లక్ష పరిహారం నేటికీ అందలేదు. ఇలా అనేకమంది బీమా పథకంలో పరిహారం కోసం ఎదురుచూస్తున్నారు. వాస్తవానికి 30 రోజుల్లోపే బీమా పరిహారం సొమ్ములు బాధిత కుటుంబాలకు అందాల్సి ఉంది. ఇంటి పెద్దను, ఆసరా అందించే వారిని కోల్పోయి కుటుంబాలు పోషణ కష్టంగా మారిన పరిస్థితుల్లో ప్రభుత్వం అందిస్తున్న ఈ సొమ్ము వారికి ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ నేపథ్యంలో క్లైములను త్వరితగతిన పరిష్కరించి పరిహారం సకాలంలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న పెండింగ్ క్లైములను తక్షణం నమోదు చేసి వాటిని కూడా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబాలు కోరుతున్నారు.

క్లైయిముల పరిష్కారానికి చర్యలు

ఎవరైనా సాధారణ, ప్రమాదానికి గురైన మరణాలు జరిగితే వెంటనే సచివాలయాల్లో నమోదు అవుతున్నాయి. అయితే కూటమి ప్రభుత్వం పరిహారాన్ని పెంచి అమలు చేసేందుకు చర్యలు తీసుకుంది. త్వరలోనే పెండింగ్ క్లయింలతో పాటు కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన క్లయింలు కూడా పరిష్కారమయ్యే అవకాశం ఉంది. అయితే ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎటువంటి విధివిధానాలు మాకు అందలేదు.

ఎ.శ్రీనివాసరావు, డిఆర్‌డిఎ పీడీ, కాకినాడ.

వేసవిలో జాగ్రత్తలపై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

కలెక్టర్ పి.ప్రశాంతి శనివారం తన క్యాంపు కార్యాలయం నుంచి అధికారులతో, సిబ్బందితో వేసవి దృష్ట్యా తాగునీరు సరఫరా, పారిశుధ్య నిర్వహణ అంశాలపై శనివారం జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న వేసవి నేపథ్యంలో తాగునీరు సరఫరా విధానంలో ఎటువంటి ఆటంకం లేకుండా చూసుకోవాలని సూచించారు. ఒఆర్ఎస్ నిర్వహణా వ్యవస్థతో వాటికి అనుసంధానంగా చేపట్టే పనులన్నీ సమాంతరంగా నిర్వహించాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో 180 హ్యాండ్‌బోర్ పంపులకు మరమ్మతులు చేపట్టనున్నట్లు అధికారులు వివరించారు. పారిశుధ్య నిర్వహణ, సురక్షిత, స్వచ్ఛమైన తాగునీరు, పారిశుధ్య సేవలు తగిన విధంగా నిర్వహిస్తున్నట్టు నిర్ధారించుకోవడం ముఖ్యం అని కలక్టర్ ప్రశాంతి పేర్కొన్నారు. వాతావరణ నిపుణులు హెచ్చరికల నేపథ్యంలో రానున్న 10, 15 రోజుల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని కలక్టర్ తెలిపారు. కలుషిత నీటి ద్వారా సంక్రమించే నీటి ద్వారా సంక్రమించే కలరా వ్యాధి, శారీరకంగా సంక్రమించే కాలేయాన్ని ప్రభావితం చేసే అతిసార, టైఫాయిడ్, ఇన్ఫెక్షన్ బారిన ఇతర వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే శుద్ధమైన తాగునీరు సరఫరా చెయ్యాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు ఎస్.చిన్న రాముడు, మున్సిపల్ కమిషనర్ కేతన్‌గార్గ్, ఆర్‌డిఒలు, ఇతర జిల్లా, డివిజన్ మండల గ్రామ స్థాయిలోని అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న మహిళా శిశు సంక్షేమాధికారి, ఎఎస్‌పి

బేటీ బచావోపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

బేటీ బచావో బేటీ పడావో యొక్క లక్ష్యాలపై అవగాహన కల్పించడం కోసం మహిళలతో బైక్ ర్యాలీ నిర్వహించినట్టు జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె.విజయకుమారి, ఎఎస్‌పి సుబ్బరాజు పేర్కొన్నారు. శనివారం పుష్కర్ ఘాట్ నుంచి దేవీచౌక్ వరకు మహిళలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బేటీ బచావో బేటీ పఢావో కార్యక్రమం ద్వారా పౌరుల ఆలోచనా ధోరణిని మార్చే సమయంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు, సమాజంలో అంతర్లీనంగా ఉన్న వివక్షను పరిష్కరించడం కోసం మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాలల లింగ నిష్పత్తిని (సిఎస్ఆర్) తగ్గించడంతో పాటు అనేక రకాల సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నట్టు, ఆడపిల్లలను రక్షించడంతోపాటు లింగ-ఆధారిత అసమానతలను తొలగిస్తూ మహిళా సాధికారతను కూడా పెంచుతోందన్నారు. ఆడపిల్లల విద్య, వారి సామాజిక భాగస్వామ్యం సమాజ పరిణామ క్రమంలో ఎంతో ప్రాధాన్యత కలిగి ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పిలు భవ్య కిశోర్, బి.విద్య, సిఐ మంగాదేవి, ఎస్ఐ అమీనా బేగం, ఐసిడిఎస్ అధికారులు బేబీరాణి, మహిళపోలీసులు, ఐసిడిఎస్ సిబ్బంది, ఇతర అధికారులు సిబ్బంది, మహిళలు హాజరయ్యారు.

విద్యార్థినులకు ఓపెన్ హౌస్‌పై అవగాహన

ప్రజాశక్తి-తాళ్లపూడి, గోకవరం

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం ఇంటర్ విద్యార్థినిలకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ స్టేషన్ నిర్వహణపై విద్యార్థినిలకు వివరించారు. ఎస్ఐ టి.రామకష్ణ ఆధ్వర్యాన నిర్వహించిన ఈ కార్యక్రమంలో కొవ్వూరు సిఐ విజయబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ వారోత్సవాల్లో భాగంగా పిల్లలకు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల విద్యార్థినిలు, మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గోకవరంలో వివిధ కళాశాలలో విద్యార్థునులకు చట్టపరమైన అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. నార్త్ జోన్ డిఎస్‌పి వై.శ్రీకాంత్, కోరుకొండ సిఐ సత్యకిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ చట్టపరమైన సెక్షన్‌లపైన, మాదకద్రవ్యాలపై విద్యార్థునులకు అవగాహన కల్పించినట్టు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా మహిళా సాధికారత కార్యక్రమంలో వివిధ కళాశాలలో చదువుతూ, హాస్టల్లో ఉండే విద్యార్థునులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. పోలీసు స్టేషన్లో రిసెప్షన్, మహిళ రక్షక్, డయల్ 112, ఎఫ్ఐఆర్, లాకప్, విహెచ్ఎఫ్ కమ్యూనికేషన్, సెట్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గోకవరం ఎస్ఐ పవన్ కుమార్, విద్యార్థునులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కార్టూన్ 'నిజం'



91 శాతం సామాజిక పింఛన్ల పంపిణీ

జిల్లావ్యాప్తంగా లబ్ధిదారులకు అధికారులు శనివారం సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు.

ప్రజాశక్తి -యంత్రాంగం

రాజమహేంద్రవరం రూరల్ ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను ఇంటి వద్దకే లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. కోరుకొండ మండలం బూరుగుపూడి పంచాయతీ పరిధిలో పలువురు లబ్ధిదారులకు కలెక్టర్ పెన్షన్ నగదును అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెండు లక్షల 35 వేల 344 మంది లబ్ధిదారులకు రూ.102. కోట్ల 4 లక్షల 19 వేల 500 పంపిణీకి సంబంధించి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. శనివారం మధ్యాహ్నం 12 గంటలకి 2,14,336 మందికి నగదు చెల్లింపు చేసినట్టు తెలిపారు.

నిడదవోలు మండల పరిధిలో 10,310 మందికి ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో నిర్వహించినట్టు జిల్లా సూక్ష్మ సేద్య అధికారి, మండల ప్రత్యేకాధికారి ఎ.దుర్గేష్ తెలిపారు. మండలంలోని గోపవరం, డి.ముప్పవరం, సమిశ్రగూడెం గ్రామాలలో లబ్ధిదారులకు ఇంటి వద్దనే పెన్షన్లను పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిం డి.లక్ష్మీనారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

పెరవలి మండలంలో 18 గ్రామాల్లో 10,171 పెన్షన్స్ ఉండగా 9,554 మంది లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసినట్టు ఇన్‌ఛార్జి ఎంపిడిఒ సిహెచ్.వెంకటరమణ తెలిపారు. తొలిరోజు 93.93 శాతం పెన్షన్లు పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం బండారు వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

చాగల్లు మండలంలోని 13 గ్రామాల్లోని 18 గ్రామ సచివాలయాల పరిధిలో పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి తెలిపారు . ఇప్పటివరకు 94 శాతం పెన్షన్స్ పంపిణీ చేసినట్టు ఆమె తెలిపారు.

కడియం మండలంలో 95.4 శాతం పింఛన్లు పంపిణీ చేసినట్టు అధికారులు తెలిపారు. ఎంపిడిఒ కె.రమేష్ ఆధ్వర్యాన పింఛన్లు పంపిణీ చేశారు. ఆయన వేమగిరితో పాటు మండలంలో పలు గ్రామాల్లో పర్యటించి పింఛన్ల పంపిణీని పర్యవేక్షించారు. మండల పరిధిలో 11,761 మందికి రూ.5 కోట్ల, తొమ్మిది లక్షల, 93 వేలు మంజూరు కాగా మొదటి రోజు సాయంత్రానికి 11,220 మందికి పింఛన్లు పంపిణీ చేశారు.

పారిశుధ్య సమస్య నివారణకు చర్యలు

ప్రజాశక్తి-గోపాలపురం

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పారిశుధ్య నివారణకు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ శాఖ అధికారి శాంతామణి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. శనివారం మండలంలోని వేళ్లచింతలగూడెం, గోపాలపురంలో కుమ్మరికుంట ఏరియాలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా డివిజనల్ పంచాయతీ అధికారి అమ్మాజీతో కలిసి డిపిఒ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామస్తులకు తడి పొడి చెత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పారిశుధ్య సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు చెత్త సేకరణ చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో సర్వే నిర్వహించి శానిటేషన్ సమస్యలు, మంచినీటి సమస్యలు తెలుసుకొని ముందుగానే పరిష్కరించాలని అన్నారు. వేసవికాలం గ్రామాలలో తాగునీటి ఎద్దడి లేకుండా ముందుగానే చర్యలు చేపట్టాలన్నారు. తడి పొడి చెత్త వేరుచేసి చెత్త సంపద కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ బిఎస్ఎస్.శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు అనురాధ, వై.అలేఖ్య, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డిపిఒ

బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న వైసిపి నాయకులు

మృతుల కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి-తాళ్లపూడి

తాడిపూడిలో గోదావరి నదిలో మునిగి చనిపోయిన మృతుల కుటుంబాల దీనస్థితిని వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్ దృష్టికి తీసుకువెళ్లి ఆదుకుంటామని పార్టీ జిల్లా ఇన్‌ఛార్జి, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో మాజీ మంత్రులు, పార్టీ నాయకులు శనివారం తాడిపూడిలో మృతుల కుటుంబాలను పరామర్శించారు. వేణుగోపాల్ వెంట మాజీ మంత్రి తానేటి వనిత, కొవ్వూరు ఇన్చార్జ్ తలారి వెంకట్రావు, పార్టీ మండల అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వరరావు, తాడిపూడి సర్పంచ్ నామా గోపాలం పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు శనివారం నుంచి ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.

ప్రజాశక్తి-యంత్రాంగం

తాళ్లపూడి మండలంలోని వేగేశ్వరపురం జూనియర్ కళాశాలలో 21 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారని ఎగ్జామ్ చీఫ్ గౌరీనాథ్ తెలిపారు. ఈ పరీక్షా కేంద్రంలో పరీక్షలు రాయడానికి 301 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 280 మంది హాజరయ్యారని ఆయన తెలిపారు. పరీక్షలు రాయడానికి వచ్చిన విద్యార్థులకు తమ హాల్ టికెట్ నెంబర్లు ఏ గదిలో ఉన్నాయో సూచించే ఇన్ఫర్మేషన్ బోర్డులు ఏర్పాటు చేయకుండా కళాశాల అధికారులు ఏ ఫోర్ షీట్‌లో సగం వరకే ముద్రించి గోడలకు అంటించడంతో రూమ్ నెంబర్లు వెతుక్కునే విద్యార్థులు గందరగోళంతో ఇబ్బందులు గురయ్యారు. మరి కొంతమంది అసలు తమ నెంబరే కనబడటం లేదంటూ అక్కడ ఉన్న పోలీసులను ఆశ్రయించారు. దీంతో ఎస్ఐ టి.రామకృష్ణ ఈ విషయంపై దృష్టి సారించి విద్యార్థులకు ఏ రూము కేటాయించిందీ తానే స్వయంగా బోర్డుపై పరిశీలించి తెలిపారు.

చాగల్లు శ్రీవెలగపూడి రామకష్ణ జూనియర్ కళాశాలలో శనివారం ఇంటర్ మొదటి సంవత్సరం 148 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 12 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ప్రిన్సిపల్ కె.పావని తెలిపారు

గోపాలపురం మొదటి రోజు జరిగిన పరీక్షకు 29 మంది గైర్హాజరైనట్టు పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ తెలిపారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో మొదటి రోజు 309 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా, 296 మంది విద్యార్థులు హాజరయ్యారు. 13 మంది గైర్హాజరైనట్టు సిఎస్ తెలిపారు. మరొక సెంటర్ శ్రీగౌతమి జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం 287 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా వారిలో 271 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 16 మంది గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ కెఎంకెఆర్ కుమార స్వామి, డిఒడి రాజు తెలిపారు.

గోకవరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 477 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా మొదటి రోజున 422 మంది విద్యార్థులు హాజరైనట్లు 55 మంది పరీక్షలకు గైర్హాజరైనట్లు ఎగ్జామ్స్ చీఫ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ తెలిపారు.

తాళ్లపూడిలో పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు

అగ్ని ప్రమాదంలో పొగాకు బ్యారెన్లు దగ్ధం

ప్రజాశక్తి - సీతానగరం

కాటవరంలో శనివారం సంభవించిన అగ్ని ప్రమాదంలో నాలుగు పొగాకు బ్యారెన్లు పూర్తిగా మంటల్లో కాలి దగ్ధమయ్యాయి. కాటవరం గ్రామానికి చెందిన చిట్టూరి వరప్రసాద్‌కు చెందిన బ్యారెన్లు చిట్టూరి కాశి లీజుకు తీసుకున్నారని, పోలిన ప్రకాశంకు చెందిన నాలుగు టొబాకో బ్యారన్లు, రెండు పాకలు అగ్నిప్రమాదంలో దగ్ధమయ్యాయని తెలిపారు. బ్యారన్లు పొగాకు క్యూరింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగింది. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో రూ.50 లక్షల ఆస్తి నష్టం కలిగినట్టు తెలుస్తోంది. సీతానగరం ఎస్ఐ రామ్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి భాష్యం స్కూల్లో రెండు రోజులపాటు విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను ఘనంగా నిర్వహించారు. స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రాజెక్టులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ పి.పేరయ్యనాయుడు మాట్లాడుతూ దేశ ప్రగతిని ప్రపంచగతిని మార్చగలిగే ప్రబలమైన శక్తి శాస్త్ర సాంకేతిక రంగాలకు శాస్త్రవేత్తలకు ఉందని, ఆ దిశగా విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచేవిధంగా విద్యార్థులచే సైన్స్ ప్రాజెక్టుల ప్రదర్శన నిర్వహిస్తున్నామని తెలిపారు. భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి సాధించిన ఆసియాకు చెందిన మొదటివ్యక్తి సర్ సివి.రామన్ భారతీయుడు కావడం మనకు గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలకు ఆటల పోటీలు

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు జిల్లా పరిషత్ హైస్కూల్లో శనివారం అంగన్‌వాడీ కార్యకర్తలకు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలిచిన వారిని జిల్లా స్థాయిలో ఆటల పోటీలకు పంపిస్తామని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పివి.పద్మ తెలిపారు. పోటీలకు రిఫరీగా హైస్కూల్ పీడీ విజయలక్ష్మి వ్యవహరించారు. ఈ కార్యమంలో శిరీష, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆస్తి పన్నుల చెల్లింపునకు కౌంటర్లు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

2024-2025 ఆర్థిక సంవత్సరం 31-03-2025తో ముగియుచున్నందున ఆస్తిపన్ను, ఖాళీస్థలం పన్ను, నీటి ఛార్జీల చెల్లింపుదారుల సౌకర్యార్థం సెలవు దినాలలో కూడా నగరపాలక సంస్థ ట్రెజరీలో పన్ను చెల్లింపునకు వెసులుబాటు కల్పించారు. పన్ను చెల్లింపుదారులు ఆన్‌లైన్ ద్వారా, లేదా చెక్కుల ద్వారా, CDMA.AP.GOV.IN పోర్టల్‌లో చెల్లించవచ్చని తెలిపారు. సమీప సచివాలయాలలో పరిపాలనా కార్యదర్శి ద్వారా కూడా పన్నులు చెల్లించవచ్చును. కావున ఆస్తిపన్ను, ఖాళీస్థలం పన్ను, నీటి ఛార్జీలు చెల్లించాల్సిన వారు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

చోరీల నివారణకు సిసి కెమెరాల దోహదం

ప్రజాశక్తి-చాగల్లు

చోరీలు అరికట్టడానికి సిసి కెమేరాలు దోహదం చేస్తాయని ఎస్ఐ కె.నరేంద్ర తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం దాతల సహకారంతో గ్రామాల్లో మారు మూల ప్రాంతాల్లో చోరీల అరికట్టడానికి సిసి కెమేరాలు ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. ట్రాఫిక్ నిబంధనల అమలుకు 10 స్టాపర్ బోర్డులు దాతల ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. వాహనదారులు హెల్మెట్ తప్పనిసరినిగా ధరించాలని, కార్ డ్రైవింగ్‌లో బెల్టు తప్పనిసరి అని పేర్కొన్నారు. అన్ని రకాల వాహనాలకూ లైసెన్స్‌లు సక్రంగా ఉండాలని ఆయన సూచించారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి : డిపిఒ

ప్రజాశక్తి-తాళ్లపూడి

పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దష్టి సారించాలని జిల్లా పంచాయతీ అధికారి వి.శాంతామణి అన్నారు. గ్రామాల్లో జరుగుతున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని పరిశీలించడానికి డిపిఓ శనివారం తాళ్లపూడి మండలానికి వచ్చారు. ఈ క్రమంలో అన్నదేవరపేట గ్రామాన్ని సందర్శించారు. అక్కడ పనులను పరిశీలించారు. స్థానిక అధికారులతో కలిపి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి తడి చెత్త, పొడిచెత్తతో పాటు పారిశుధ్యం ఆవశ్యకతను పంచాయతీ సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఒ వై.అమ్మాజీ, ఎంపిడిఒ రమణ, ఇన్‌ఛార్జి ఇఒపిఆర్‌డి వీరన్న, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆశ..నిరాశ...

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

కూటమి ప్రభుత్వం తాజాగా ప్రకటించిన బడ్జెట్‌లో జిల్లాకు మొండి చేయి చూపించింది. ఈ బడ్జెట్‌పై జిల్లా వాసులు పెట్టుకున్న ఆశలు పూర్తిగా ఆవిరయ్యాయి. ఉభయ గోదావరి జిల్లాల్లో కూటమి అభ్యర్థులకు 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టిన విషయం విధితమే. అయితే ప్రజా ప్రతినిధుల్లో కొరవడిన చిత్తశుద్ధికి తాజా బడ్జెట్ సాక్షిగా నిలిచింది. పారిశ్రామిక, పర్యాటక అభివృద్ధికి ప్రోత్సాహం కల్పిస్తామంటూ ఇచ్చిన హామీలు ఆచరణలో అమలుకు నోచుకోలేదు. దీంతో ఉపాధి అందని ద్రాక్షలా మారనుందనే వాస్తవం తేటతెల్లమవటంతో నిరుద్యోగుల ఆశలు ఆవిరయ్యాయి. [?] ఉమ్మడి గోదావరి జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు కనీస ప్రాధాన్యత కల్పించలేదు. దీంతో రైతుల్లో నిరాశ వ్యక్తం అవుతోంది. కోనసీమలో కొబ్బరి ఆధారిత పరిశ్రమలు, సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరం పుష్కరాలకు సమయాత్తమవుతున్న ఈ తరుణంలో తాజా బడ్జెట్ నిరాశ పరిచింది. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలకు పూర్తి స్థాయి నిధులు కేటాయించలేదని విశ్లేషకులు సైతం తెల్చి చెప్పటంతో ప్రజలలో ఆందోళన వ్యక్తమవుతోంది. టిడిపి అధినేత చంద్రబాబు ఎన్నికల ముందు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు చిత్తశుద్ధితో అమలు చేయాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.

ఎంఎల్‌సి ఎన్నికలు అపహాస్యం

కూటమి పాలనలో ఎంఎల్‌సి ఎన్నికలు అపహాస్యంపాలయ్యాయని ఓటర్లు మండిపడుతున్నారు. పాలనా యంత్రాంగం అధికార పార్టీకి కొమ్ముకాయటమే ఈ దుస్థితికి కారణమని సుస్పష్టం. గత నెలాఖరున ఎంఎల్‌సి ఎన్నికలు నిర్వహించిన విషయం విధితమే. ఈ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటి నుంచి అధికార యంత్రాంగం తీరు పలు విమర్శలకు దారి తీసింది. ఎన్నికల కోడ్‌ను సైతం పక్కన పెట్టి అధికార పార్టీ నేతలు యథేచ్ఛగా ఆర్భాట ప్రచారానికి తెరలేపారు. ఎన్నికల మూడు రోజుల ముందు మరో అడుగులు ముందుకేసి ఓటర్లను ప్రలోభాలకు గురి చేశారు. మండలాల వారీగా ఓటుకు రూ.3 వేలు చొప్పున నగదు పంపిణీ చేసిన ఘటన యావత్ రాష్ట్ర ప్రజానీకాన్ని నివ్వెర పరిచింది. ఈ నగదు పంపిణీ కార్యక్రమానికి సాక్షాత్తు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజక వర్గం వేదిక కావటం ఈ ఎన్నిక వెనుక పాలకుల దుర్నీతిని అద్దం పట్టింది. అయితే ఈ ఘటనలపై ఉన్నతాధికారులు ఏటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది. ఈ ఎన్నికలలో టిడిపి, పిడిఎఫ్ మధ్యనే పోటీ నెలకొన్న విషయం విధితమే. ఓటర్ల తీర్పు తెలుసుకోవాలంటే మరి కొద్ది రోజులు వేచిచూడాల్సి ఉంది.

పరీక్షల గంట.....మ్రోగెనంట

విద్యార్థులకు పరీక్షల గంట మోగింది. గత వారంలో ప్రాక్టికల్స్ పరీక్షలు పూర్తి చేసిన ఇంటర్మీడియట్ విద్యార్థులు తాజాగా థియరీ పరీక్షలకు కుస్తీ పడుతున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఎగ్జామ్స్ సెంటర్లలో పరీక్షల సందడి వాతావరణం నెలకొంది. పలు కేంద్రాలలో అరకొర వసతులు ఏర్పాటు చేయటంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పలేదు. గత రెండేళ్లుగా ఇంటర్మీడియట్ ఫలితాలలో జిల్లా వెనుకంజ వేస్తున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆశాకాతో [?] ఇంటర్మీడియట్ బోర్డు అమలు చేసిన 'సంకల్ప్' కార్యక్రమం ఏ మేరకు ఫలితాలను ఇస్తుందో వేచి చూడాలంటే మరి కొన్ని రోజులు వేచి చూడాల్సిందే. 10వ తరగతి పరీక్షలకు సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కసరత్తు చేస్తున్నారు. పది, ఇంటర్మీడియట్ ఫలితాలలో ఈ సారైనా మెరుగైన ఫలితాల దిశగా అడుగులు వేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఆందోళన కల్గిస్తున్న మద్యం పాలసీ

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. గత ప్రభుత్వం అమలు చేసిన మద్యం పాలసీలో వైఫల్యాలను ఎండగట్టిన కూటమి ప్రభుత్వం ఆచరణలో పూర్తి భిన్నమైన విధానాలను అమలు చేస్తోందనే అభిప్రాయం ప్రజలలో వ్యక్తమవుతోంది. పారదర్శకత పేరుతో జిల్లా వ్యాప్తంగా లాటరీ పద్ధతిన షాపులు కేటాయించిన విషయం విధితమే. అధిక ధరలకు విక్రయించినా, బెల్టు షాపులు నిర్వహించినా లైసెన్సులు రద్దు చేస్తామంటూ చేసిన హెచ్చరికలు నీటి మీద రాతలుగా మారాయి. గడిచిన 3 నెలల్లో మద్యం షాపులు రెట్టింపు సంఖ్యలో బెల్టు షాపులకు నిర్వాహకులు తెరలేపారు. ఇది చాలదన్నట్లు షాపులకు అనధికార పర్మిట్ రూమ్‌లను ఏర్పాటు చేసి మందుబాబులకు ఆశ్రయం కల్పిస్తున్నారు. అధికార యంత్రాంగం ఇప్పటికైనా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టకపోతే మద్యం పాలసీలో అబాసుపాలు కాక తప్పదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

నేరాలు ఘోరాలు

నకిలీ మద్యం కేసులో ఇద్దరి అరెస్టు

ప్రజాశక్తి - కాకినాడ

విదేశాలకు చెందిన మద్యం పేరుతో నకిలీ మద్యాన్ని విక్రయిస్తున్న ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను శనివారం త్రీటౌన్ సిఐ కెవిఎస్.సత్యనారాయణ మీడియా సమావేశంలో వివరించారు. కాకినాడ సాంబమూర్తి నగర్ ప్రాంతానికి చెందిన సయ్యద్ నబీల్ బాషా, కాకినాడ బ్యాంక్ పేటకు చెందిన శీలం రామకృష్ణ గత 3 నెలల నుంచి డబ్బు సులువుగా సంపాదించాలనే ఉద్దేశంతో హైదరాబాద్ నుంచి ఖాళీ విదేశీ మద్యం బాటిళ్లను సేకరించి కాకినాడలో లభించే ఇండియన్ మేడ్ విస్కీ లిక్కర్ బాటిళ్లను కొని ఒక పరికరంతో ఖాళీ సీసాలోకి మందును నింపి విదేశీ బాటిళ్లుగంటూ ఎక్కువ నగదుకు అమ్మేవారన్నారు. ఈ వ్యవహారంపై నిఘా ఉంచగా శుక్రవారం బ్యాంకు పేటలో వారిద్దరిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి వారికి రిమాండ్ విధించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో త్రీ టౌన్ ఎస్ఐ కె.విజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో తాటాకిల్లు దగ్ధం

ప్రజాశక్తి - కోటనందూరు

మండలంలోని అల్లిపూడి గ్రామానికి చెందిన వమ్మల సింహాచలంకు చెందిన తాటాకు ఇల్లు షార్ట్ సర్క్యూట్ వల్ల దగ్ధం అయింది. తుని అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.5 లక్షలు విలువైన సామాగ్రి మంటల్లో కాలిపోయిందని బాధితురాలు సింహాచలం ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక టిడిపి నాయకులు ఎం.లోవరాజు, బాబ్జి, నెమ్మది సత్యనారాయణ, సిటిమూరు జమీలు, అంకమరెడ్డి బుల్లిబాబు, శ్రీనివాస్ బాధితరాలిని పరామర్శించారు.

బస్సు ఢీ కొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కిర్లంపూడి

మండలంలోని సోమవారం జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి వాల్వో బస్సు ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను ఎస్ఐ సతీష్ తెలిపారు. సోమవారం గ్రామానికి చెందిన సంకు నూకరాజు(47) ఆటోలో నీటిని తరలిస్తూ యర్రవరం నుంచి సోమవారం వస్తుండగా రాజమహేంద్రవరం నుంచి వైజాగ్ వైపు వెళుతున్న బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో నూకరాజు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

మద్యం సీసాల ధ్వంసం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

సర్కిల్ పరిధిలో 322 కేసుల్లో పట్టుబడ్డ అక్రమ మద్యం సీసాలను డిఎస్‌పి టిఎస్‌కె.ప్రసాద్, ఎక్సైజ్ ఎఇఎస్ అమర్ బాబుల సమక్షంలో శనివారం ధ్వంసం చేశారు. 3607 మద్యం సీసాలను, 776 లీటర్ల నాటు సారాను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా డిఎస్‌పి ప్రసాద్ మాట్లాడుతూ అక్రమ మద్యాన్ని పూర్తిగా అరికట్టే చర్యలను తీవ్రతరం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ ఎం.మోహన్‌కుమార్, ఎస్ఐ జ్వాలా సాగర్, ఎక్సైజ్ సిఐ చిరంజీవి, సిబ్బంది, పాల్గొన్నారు.

గోతులు తవ్విన వ్యక్తిపై కేసు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

మండలంలోని జనుపల్లి జిఎంసి బాలయోగి స్టేడియంలో గోల్డ్ హంట్ అనే పేరుతో గోతులు తవ్విన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వై.శేఖర్‌బాబు తెలిపారు. గత నెల 28న మందపాటి ఆదిత్య అనే వ్యక్తి తన ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్స్ కోసం గోల్డ్ హంట్ అనే టాస్క్ పెట్టాడు. ఆ టాస్క్‌లో భాగంగా స్టేడియంలో బంగారం దాచిపెట్టినట్లు తెలిపాడు. ఆ బంగారాన్ని కనుగొన్న వారికి ఫస్ట్ ప్రైజ్ బంగారం, సెకండ్ ప్రైజ్ వెండి, థర్డ్ ప్రైజ్ ఇయర్ బడ్స్ బహుమతి లభించునని చెప్పాడు. దీంతో కొంతమంది వ్యక్తులు అనధికారకంగా స్టేడియంలోనికి ప్రవేశించి పుల్లలు, చేతులతో గోతులు పెట్టారు. ఈ ఘటనపై స్టేడియం అధికారుల ఫిర్యాదు మేరకు మందపాటి ఆదిత్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

ధర్నా చేస్తున్న ఆర్‌టిసి కార్మికులు

8వ రోజుకు చేరిన ఆర్‌టిసి కార్మికుల ఆందోళన

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఏలేశ్వరం డిపోలో పనిచేస్తున్న డ్రైవర్ ఎస్‌వి.రమణను అక్రమ సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని కార్మికులు చేపట్టిన ఆందోళన శనివారానికి 8వ రోజుకు చేరింది. శనివారం డిపో గేటు వద్ద ఎర్ర బ్యాడ్జీలు ధరించి భోజన విరామ సమయంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగ జెఎసి నాయకులు మాట్లాడుతూ గత 8 రోజులుగా కార్మికులు వివిధ రూపాల్లో ఆందోళన నిర్వహిస్తున్న యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఆర్‌టిసి చట్టం 1/2019 విరుద్ధంగా డ్రైవర్‌ను సస్పెండ్ చేశారని అన్నారు. తక్షణమే డ్రైవర్‌ను విధుల్లోకి తీసుకోకుంటే సోమవారం నుంచి రిలే నిరహారదీక్షలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎంయు కార్యదర్శి కె.త్రిమూర్తులు, ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి యుబిఎం. కుమార్, యునైటెడ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి నేకూరి ప్రకాశరావు, పాల్గొన్నారు.

వ్యక్తిగత భద్రతతో సామాజిక భద్రత సాధ్యం

ప్రజాశక్తి - సామర్లకోట

విద్యార్థి దశ నుంచి వ్యక్తిగత భద్రత, రోడ్డు సేఫ్టీ పై అవగాహన ఏర్పరుచుకోవడం ద్వారా సామాజిక భద్రతను అలవర్చుకోవాలని వెంకట్రామా ఆయిల్ ఇండస్ట్రీ జనరల్ మేనేజర్ ఎన్.రామమోహనరావు అన్నారు. శనివారం స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో వెంకట్రామా ఆయిల్ ఇండస్ట్రీ భద్రతా వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం తోటకూర సాయిరామకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు రహదారి భద్రత నియమాలు, వివిధ పరిశ్రమల్లో భద్రతకు తీసుకునే ఏర్పాటు గురించి అవగాహన కల్పించారు.

అమరుల స్ఫూర్తితో ప్రజాసేవకు అంకితం

ప్రజాశక్తి - కాకినాడ

అమరవీరులకు నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు, కార్యకర్తలు

అమరవీరుల స్ఫూర్తితో నిరంతరం ప్రజా సేవ అంకితం కావాలని సిపిఎం నేతలు పిలుపునిచ్చారు. స్థానిక సుందరయ్య భవన్‌లో అమరవీరుల సంస్మరణ సభ కె.సత్తిరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తొలి కార్యదర్శిగా పనిచేసిన ఇనుగంటి నారాయణరావు, సిపిఎం జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కార్మికోద్యమ నేతగా కృషి చేసిన జిఎస్.బాలాజీదాస్, ఉపాధ్యాయుడిగా తనదైన శైలిలో ప్రజాసేవ చేసిన గుండపు చిట్టియ్య, కార్మిక నేత బిబి.నాయుడు వంటి అమరవీరులకు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దువ్వా శేషబాబ్జి, జి.బేబిరాణి, ఎం.రాజశేఖర్, సిహెచ్.రమణి, సిహెచ్.రాజ్‌కుమార్, సీనియర్ నాయకులు కర్రి నాగేశ్వరరావు తదితరులు పాల్గొని అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇనుగంటి నారాయణరావు, జిఎస్.బాలాజీదాస్ వంటి నాయకులు స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో ఎర్రజెండా చేతపట్టి కష్టజీవుల శ్రేయస్సు కోసం జీవితాలను త్యాగం చేశారని కొనియాడారు. గుండపు చిట్టియ్య ఉపాధ్యాయుడుగా పనిచేస్తూ మరో పక్క ప్రజా శ్రేయస్సు కోసం జరిగే ఉద్యమాలలో తనదైన శైలిలో భాగస్వాములయ్యారని తెలిపారు. బిబి నాయుడు శ్రీకాకుళం నుంచి వచ్చి రాజమండ్రి పేపర్ మిల్లులో కార్మికుడిగా చేరి జిల్లాలో కార్మిక ఉద్యమానికి ఎనలేని సేవ చేశారని అన్నారు. వారి త్యాగాల స్ఫూర్తితో నేటితరం నిరంతరం ప్రజా సేవ చేస్తూ సిపిఎంను బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సిపిఎం బలపడితేనే కష్టజీవులకు మంచి రోజులు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు, కమిటీ సభ్యులు మలక వెంకటరమణ, సిహెచ్. వేణులతోపాటు మేడిశెట్టి వెంకటరమణ, చంద్రమళ్ళ పద్మ, సతీష్, రమణ, వర్మ, కె. వీరబాబు, సూర్య, నాగలక్ష్మి, యు.సత్యనారాయణ, జై.రామ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుద్ధ్యంపై అవగాహన

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి, పెదపూడి, కిర్లంపూడి

యు.కొత్తపల్లిలో సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిపిఒ

యు.కొత్తపల్లి మండలంలోని ఉప్పాడ, కొత్తపల్లి, వాకతిప్ప గ్రామాల్లోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను డిపిఒ వి.రవికుమార్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంపద తయారీ కేంద్ర షెడ్లను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఇఒపిఆర్‌డి కర్రి హరికృష్ణసత్యారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, క్లాప్ మిత్రాలు పాల్గొన్నారు. అలాగే పెదపూడి మండలంలోని పెద్దాడ పంచాయతీ పరిధిలో సర్పంచ్ డోకుబుర్ర మీనాక్షి ఆధ్వర్యంలో శనివారం తడి, పొడి చెత్త సేకరణపై అవగాహన కల్పించారు. తడి, పొడి చెత్తపై ఇఒపిఆర్‌డి ఎంఎస్‌ఎన్.రెడ్డి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మన్యం శ్రీనివాసరావు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. కిర్లంపూడి మండలంలోని పలు గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో రహదారులకు ఇరువైపులా ఉన్న చెత్తను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా తడి, పొడి చెత్తలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సేకరించిన తడి, పొడి చెత్తను సంపద తయారీ కేంద్రాలకు తరలించారు. తడి, పొడి చెత్తలను వేర్వేరుగా వేసేందుకు అవసరమైన టబ్‌లను పంపిణీ చేశారు.

సిఎం సహాయ నిధితో సాయం చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

అనారోగ్యంతో బాధపడుతున్న కాకినాడ రూరల్ మండలం గోపికృష్ణ కాలనీకి చెందిన ఎలక్ట్రీషియన్ మంచిన శెట్టి ప్రసన్నకుమార్‌ను సిఎం సహాయనిధి ద్వారా ఆదుకోవాలని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు కోరారు. శనివారం బాధితునికి వివేకా అభ్యుదయ సేవా సమితి రూ.25 కేజిల బియ్యం, రూ.2,500 నగదును రమణరాజు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితుడికి మెదడులో రక్త కణాలు బ్లాక్ అయిపోవడంతో శరీరం చచ్చుబడిపోయి మంచాన పడ్డాడని తెలిపారు. ఇప్పటికే కుటుంబం రూ.8 లక్షల వరకూ వైద్యానికి ఖరు చేశారని తెలిపారు. ఎంఎల్‌ఎ పంతం నానాజీ ద్వారా సిఎం సహాయనిధికి దరఖాస్తు చేశారని, అయితే ఖర్చు పెట్టిన రూ.8 లక్షలతోపాటు, ఇంకా వైద్యానికి అవసరమైన రూ.2 లక్షలు కలిపి మొత్తం రూ.10 లక్షలను సిఎం సహాయ నిధి నుంచి విడుదల అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్

ప్రజాశక్తి - పిఠాపురం

పట్టణంలోని ఒక ఆటో డ్రైవర్ తన నిజాయితీని చాటుకున్నాడు. స్థానికులు,పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం..పట్టణంలోని జిల్లా కోర్టులో స్టెనోగా విధులు నిర్వహిస్తున్న అన్నపూర్ణ స్థానిక ఉప్పాడ సెంటర్ వద్ద ఆటో ఎక్కి అరకాసు బంగారం, రూ.2,500 నగదు, సెల్‌ఫోన్, పెన్ డ్రైవ్‌తో ఉన్న బ్యాగును ఆటోలో మర్చిపోయి దిగిపోయారు. ఆటో దిగిన ఆమె కొద్దిసేపటికి బ్యాగ్ ఆటోలో మర్చిపోయిన సంగతి గుర్తుకు వచ్చి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఇంతలో సదరు ఆటో డ్రైవర్ నాగబాబు పోలీసులకు మహిళ మర్చిపోయిన బ్యాగును అందజేసి తన నిజాయితీని చాటుకున్నాడు. ఆ బ్యాగును పోలీసుల సమక్షంలో అన్నపూర్ణకు నాగబాబు అందజేశాడు. సిఐ శ్రీనివాస్, ఎస్ఐ మణికుమార్, అదనపు ఎస్ఐ జాన్ బాషా ఆటో డ్రైవర్‌ను అభినందించారు.

ఆకట్టుకున్న కైనెటిక్ కిడ్స్ ప్రదర్శన

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక ప్రతిభ పాఠశాలలో ప్రిప్రైమరీ చిన్నారులు ప్రదర్శించిన కైనటిక్ కిడ్స్ ప్రదర్శన చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. జాతీయ సైన్స్ దినోత్సవంలో భాగంగా 2వ రోజు శనివార ఈ ప్రదర్శనను పాఠశాల కరస్పాండెంట్ ఎస్‌వివిజి.ప్రకాష్, డైరెక్టర్ సుధారాణి ప్రకాష్ ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో చిన్నారులచే వెజిటబుల్, ఫ్రూట్ మార్టు, వారి తరగతుల సబ్జెక్టుల ఆధారంగా తయారుచేసిన ప్రొజెక్ట్‌లలో తినకూడని జంక్ ఆహారపదార్థాలు మొదలగు వాటిని కూడా చేర్చి చక్కగా వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎస్‌వివిజి.ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయపర- సృజనాత్మక ఆలోచనలు పెంచేందుకు ఈ ప్రదర్శనలు దోహదం చేస్తాయన్నారు. చిన్నారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ టి.సునీత, వైస్-ప్రిన్సిపల్ పి.శ్రీగౌరి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లీదండ్రులు పాల్గొన్నారు.

వల్లభ స్వామికి రూ.3,36,168 ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని తిరుపతిలో ఉన్న శృంగార వల్లభ స్వామికి శనివారం ఒకరోజు రూ.3,36,168 ఆదాయం సమకూరిందనిఆలయ కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. వివిధ దర్శనం టిక్కెట్ల ద్వారా రూ.2,38,260, అన్నదాన విరాళాల ద్వారా రూ.67,803, కేశఖండన ద్వారా రూ.5,160, తులాభారం ద్వారా రూ.700, లడ్డూ ప్రసాదం ద్వారా రూ.23,745, కానుకల రూపేణా రూ.500 వెరసి రూ.3,36,168 ఆదాయం సమకూరిందని తెలిపారు. యాత్రికులకు పులిహార ప్రసాదం, మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి నారాయణచార్యులు, పురుషోత్తమాచార్యులు, ఆలయ సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

రొయ్యల చెరువుల పరిశీలన

ప్రజాశక్తి - కరప

స్థానికంగా అక్రమంగా నిర్వహిస్తున్న రొయ్య చెరువులను అధికారులు పరిశీలించారు. అనుమతులు లేకుండా రొయ్యల సాగు చేస్తున్నారని కొందరు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో శనివారం డిఎఫ్ఒ కె.కరుణాకరరావు, ఎఫ్‌డిఒ ఉమామహేశ్వరరావు, ఆర్ఐ పవన్, ఇరిగేషన్ ఎఇ ఎన్.నాగభవాని ఆయా రొయ్యల చెరువులు, పొలాలు, కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పరిశీలన చేసామని, ఇందుకు సంబంధించిన నివేదికను అధికారులకు నివేదిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒ గణపతి, రైతులు నూకల సూరిబాబు, పేకేటి సూరన్న, అనిశెట్టి సత్తిబాబు, రెడ్డి బుజ్జి, పేకేటి కృష్ణ, గండి వీరబ్రహ్మం, పుణ్యమంతుల సత్యనారాయణ, చోడపనిడి గోవిందు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మండలంలోని లింగంపర్తి గ్రామంలో వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం బుద్ధుడు ఆసుపత్రి సౌజన్యంతో శనివారం ఉచిత నేత్రవైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని మాజీ జడ్‌పిటిసి జ్యోతుల పెదబాబు ప్రారంభించారు. ఈ శిబిరంలో నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, కళ్ళజోళ్ళు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరావు తెలిపారు.

బడ్జెట్లో వెనకబడిన వర్గాలకు ప్రాధాన్యం

ప్రజాశక్తి - పెద్దాపురం

రాష్ట్ర బడ్జెట్లో వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వటం పట్ల టిడిపి రాష్ట్ర కార్యదర్శి కాకినాడ రామారావు హర్షం వ్యక్తం చేశారు. బిసిల అభివృద్ధికి రూ.47,456 కోట్లు, మైనారిటీలకు రూ.5,434 కోట్లు, ఎస్‌సిలకు రూ.15 వేల కోట్లు, ఎస్‌టిలకు రూ.8159 కోట్లు కేటాయించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

94 శాతం పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలో శనివారం చేపట్టిన పింఛన్ల పంపిణీ 94 శాతం పూర్తియిందని ఎంపిడిఒ నాతి బుజ్జి తెలిపారు. శనివారం ఉదయం నుంచి సాయంత్రం 4 గంటల వరకూ 8341 మందిలో 7,833 మందికి పింఛన్‌ను అందించినట్లు తెలిపారు.

అంకెల గారడీ బడ్జెట్ : రఘురామ్

ప్రజాశక్తి - జగ్గంపేట

కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం అంకెల గారడీ బడ్జెట్‌గా కన్పిస్తుందని వైసిపి బూత్ కమిటీల జిల్లా అధ్యక్షులు ఒమ్మి రఘురామ్ శనివారం ఓ ప్రకటనలో ఆక్షేపించారు. రూ.3.22 లక్షల కోట్ల బడ్జెట్లో రూ.1.03 లక్షల కోట్లు అప్పుగా చూపడం ద్వారా ప్రభుత్వ డొల్లతనం కనబడుతుందని అన్నారు. రాష్ట్ర రెవెన్యూ రూ.2.17 లక్షలు అని ప్రకటించారని, ఆ సృష్టించిన సంపద ఎవరికి ఖర్చు చేస్తారని ఆయన ప్రశ్నించారు. పథకాల అమలులో కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. నిరుద్యోగ భృతి, మహిళలకు నెలకు రూ.1500, ఉచిత బస్సు ఊసేలేదన్నారు.

నలుగురు అధ్యాపకుల తొలగింపు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మహారాణి కళాశాలకు చెందిన మరో నలుగురు అధ్యాపకులను సోమవారం నుంచి విధుల్లోకి రావద్దని యాజమాన్యం నోటిమాటగా చెప్పడంతో అధ్యాపక వర్గంలో ఆందోళన వ్యక్తం అవుతోంది. గత ఏడాది 9 మంది అధ్యాపకులను యాజమాన్యం తొలగించింది. కళాశాలను ప్రభుత్వం నడిపించేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

షోరూమ్‌ను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ వనమాడి వెంకటేశ్వరరావు

జోయాలుక్కాస్ జ్యూవలరీ పునః ప్రారంభం

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ నగరంలో జోయాలుక్కాస్ జ్యూవలరీ షాపు పునః ప్రారంభం అయింది. జోయాలుక్కాస్ గ్రూప్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ జోయాలుక్కాస్ , ఎంఎల్ఎ వనమాడి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ఈ షోరూమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ షాపులో ఆధునిక అంతర్జాతీయ ప్రమాణాలు గల ఇంటీరియర్ డిజైన్, ఆధునిక భద్రతా వ్యవస్థలతోపాటు, వ్యయభరితమైన కలక్షన్స్ సమకాలిన డిజైన్లలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేకమైన ఫస్ట్-లుక్ కలక్షన్స్, ప్రత్యేకమైన ప్రారంభోత్సవపు డిస్కౌంట్లను యాజమాన్యం ప్రకటించిందని వెల్లడించారు. 2025కి చెందిన గోల్డ్ మరియు డైమండ్స్ తాజా డిజైన్లు కూడా ప్రదర్శించబడ్డాయని, జ్యువలరీ ప్రేమికులు అందరికి ఇది ఖచ్చితంగా ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని ఆయన అన్నారు.కొత్తగా పునరుద్దరించబడిన కాకినాడ షోరూం కేవలం విక్రయాలకు మాత్రమే వేదిక కాదని, కళాత్మకత, కళాపనితనం, ఉత్తమమైన జ్యువలరీ యొక్క ఉద్వేగభరితమైన ప్రాధాన్యతలను కస్టమర్లు అనుభవించేదిగా రూపొందించినట్లు తెలిపారు. అంతర్జాతీయంగా 11 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఈ గ్రూపు వ్యాపారాల్లో జ్యువలరీ, మనీ ఎక్స్ చెంజ్, ప్యాషన్ అండ్ సిల్క్ భాగంగా ఉన్నాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా 9 వేల మంది నిపుణులతో, జోయాలుక్కాస్ అంతర్జాతీయంగా ఎన్నో పురస్కారాలు పొందిందని తెలిపారు.

5, 6 తేదీల్లో స్పెషల్ క్యాజువల్ లీవ్

ప్రజాశక్తి - కాకినాడ

ఈనెల 8 వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు ఆటల పోటీలలో పాల్గొనేందుకు ఈ నెల 5,6 తేదీలలో స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేసినట్లు కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లాలోని మహిళా ఉద్యోగులు అందరూ వివిధ క్రీడల్లో పాల్గొనేందుకు వీలుగా ఈ నెల 5, 6 తేదీల్లో సెలవు ప్రకటించాలని ఎపి నాన్-గెజిటెడ్, గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వారు అభ్యర్థించడం జరిగిందని, వారి అభ్యర్థనను పరిశీలించి క్యాజువల్ లీవ్ మంజూరి చేసినట్లు తెలిపారు.

భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

ప్రజాశక్తి - తుని, గొల్లప్రోలు

భవన కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంఘం నాయకుడు నక్కెళ్ళ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం తేటగుంట గ్రామంలో భవన కార్మికుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు 2019 నుంచి సంక్షేమ పథకాలు నిలుపుదల చేసి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. భవన నిర్మాణ కార్మికులతో ఓట్లెయించుకున్న కూటమ నాయకులు పవన్‌కళ్యాణ్, చంద్రబాబులు అధికారంలోకి వచ్చి 8 నెలలు పూర్తియినా నేటికీ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు దొరబాబు, ఈశ్వరరావు. వీరబాబు పాల్గొన్నారు. గొల్లప్రోలు మండల రెవెన్యూ కార్యాలయం వద్ద శ్రీరామచంద్ర బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అనిశెట్టి నూకరాజు ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. తొలుత యూనియన్ కార్యాలయం నుంచి మండల రెవెన్యూ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడారు.

పశువులకు గాలి కుంటు వ్యాధి టీకాలు

కరప: ఈ నెల 31వ తేదీ వరకూ పశువులకు గాలుకుంటూ వ్యాధి, బ్రూ సెల్లోసిష్ టీకాలు వేయడం జరుగుతుందని పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలయకులు డాక్టర్ ఆర్.వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం స్థానికంగా జరిగిన కార్యక్రమంలో ఆయన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆవులు, నాలుగు నెలలు వయసు కలిగిన దూడలు, గేదెలు, దూడలకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని పసు రైతులకు విజ్ఞప్తి చేశారు. పశుసంవర్ధక శాఖ ఉపసంయుక్త సంచాలకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ కాకినాడ రూరల్, కరప మండలంలో 25950, గాలికుంటు టీకాలను సిద్ధం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎడి ఎడి డాక్టర్ సురేష్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

5న కాకినాడలో జాబ్ మేళా

ప్రజాశక్తి - కాకినాడ

ఈనెల 5వ తేదీన స్థానిక జగన్నాథపురంలోని అన్నవరం సత్యవతీదేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జవహర్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి,అనంతలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఏదైనా డిగ్రీ, బిఇడి, పిజి చదివిన స్త్రీ, పురుషులు అర్హులని తెలిపారు.

విల్ డీడ్ దస్తావేజులు పడిపోయినది

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, రావులపాలెం మండలం, రావులపాలెం గ్రామానికి చెందిన కమ్మ వీర వెంకటరావు గారి కుమారుడు బి.వి.వి.సత్యప్రసాద్ అను నేను ది. 20-01-2025న నా పేరున గల **01/బికె-3/2013** నంబరు గల ఒరిజినల్ విల్ డీడ్ దస్తావేజును మా ఇంటి నుండి రావులపాలెం సెంటరుకు జిరాక్స్ తీయించుటకు వెళ్లుచున్న సమయంలో మార్గ మధ్యలో ఎక్కడో పడిపోయినది. దొరికినవారు దయచేసి ఈ క్రింది అడ్రసుకు తెలియపరచగలరు.

కమ్మ బి వి వి సత్య ప్రసాద్
రావులపాలెం, ఫోన్ : 98660 28159

ప్రకటన

నా క్లయింటు లంక శివకరుణ, తండ్రి : వీరభద్రరావు వారి సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, ఈ దిగువ షెడ్యూలు ఆస్తికి సంబంధించిన యాజమాన్యపు బదిలీలు ద.నెం.లు 381/2025, 608/1990, 741/1990, 10861/2024 అన్‌రిజిష్టర్డ్ (నమోదు కాబడని) వీలునామాలు 18-8-2016 కొటికలపూడి పెరుమాళ్ళస్వామి, కొటికలపూడి కళావతి వ్రాసి యాజమాన్యపు బదిలీలు జరిపియున్నారు. ఇంటిపన్ను మరియు విద్యుత్ సర్వీసులు లంక శివకరుణ పైరుపై మ్యూటేషన్ జరిగినది. **షెడ్యూలు ఆస్తి వివరాలు** : కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, సామర్లకోట సబ్ డి. చదలాడ గ్రామపంచాయతీ రి.స. నెం. 89/4లో 70.54 చ॥గ॥ గల ఇల్లు హద్దులు :
తూర్పు : రోడ్డు, పడమర : ఒబిలిశెట్టి దత్తుడు, దక్షిణం : రెడ్డెం రమణమ్మ, ఉత్తరం : ఒబిలిశెట్టి సత్యనారాయణ ఏ.యు. స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు కాకినాడ నందు లోను (రుణం) పొందుచున్నారు. కావున సదరు ఆస్తిపై ఎవరికైననూ ఏ విధమైన అభ్యంతరాలు వున్న యెడల ఈ ప్రకటన ప్రచురించిన తేదీ మొదలు (7) ఏడు దినములలోగా ఈ దిగువ తెలిపిన మా అడ్రస్‌కి తగిన ఆధారాలతో లిఖిత పూర్వకంగా తెలియజేయ గలరు. లేనియెడల ఎవరికి ఏ విధమైన అభ్యంతరాలు లేవని భావించి లోను పొందుట జరుగును. గడువు తర్వాత వచ్చు ఏ విధమైన క్లయిమ్‌లు, అభ్యంతరాలు మా క్లయింట్ లేదా రుణదాతను గానీ ఏ విధమైన స్థిరపరచ జాలవని యావన్మందికి తెలియజేయు చున్నాను.

ఇట్లు
కె.సర్వేశ్వరరావు,
కె. అలేఖ్య,
న్యాయవాదులు,
డోర్‌నెం. 14-482, భగత్‌సింగ్ నగర్,
యన్‌టిఆర్ బస్టాప్ ప్రక్కన, యనమలకుదురు.
విజయవాడ. ఫోన్: 95818 73334

IN THE HON'BLE COURT OF THE VII ADDL. DISTRICT & SESSIONS JUDGE AT: VISAKHAPATNAM
A.O.P. 471/2013

Between:
M/s. Sri Durga Estates,
Rep. by its Managing Partner
Sri Ketharaju Purnachandra Rao
...Petitioner
And:
Setti Mangi Reddy & 7 others
...Respondents

NOTICE

To,
Proposed Respondents No.7 & 8:
R-7 :Smt. Dwarampudi Surya Kumari,
W/o. late Suryanarayana Reddy, aged about 33 years, R/at D.No.6-57, Anaparthi Village, East Godavari District.
R-8: Sri Dwarampudi Prasad,
S/o. late Suryanarayana Reddy, aged about 18 years, R/at D.No.6-57, Anaparthi Village, East Godavari District.

Take notice that the above named petitioner filed the above case against you for adding legal heirs of deceased 5th respondent Dwarampudi Suryanarayana Reddy. Number of times the Hon'ble Court ordered notices to the Respondents No.7 & 8 through Court and by registered post, in all the times notices were returned unserved. Therefore, you are hereby summoned to appear in the above named Court and in the above numbered case on **20-03-2025** at **10:30 A.M** before the Hon'ble Court, either in person or through a pleader duly instructed and participate in the case proceedings, as other in your absence the matter will proceed with further.

A.A. SWAMY, Smt. A. JYOTHI
B. RAJYA LAKSHMI & A.N.SWETHA
Advocates
Visakhapatnam, Cell: 98481 68101.

IN THE HONOURABLE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION-II AT VISAKHAPATNAM
C.C.66/2024

Between:
Mrs. Thokala Priyadarshini
... Complainant
And:
Niva Bupa Health Insurance Company, Visakhapatnam and 6 others ... Opposite Parties
To,
Opposite Party No.7
Mr. Vanapalli Anil Kumar,
S/o.Vanapalli Rama Krishna,
3-31, Pydikonda Village,
Thondangi Mandal,
East Godavari District.

Whereas the above complainant has filed the above complaint against you and others for the reliefs mentioned therein. Whereas it is found to the satisfaction of Honourable Court that you have been evading consistently the receipt of notices in the above proceedings. Hence, the Honourable Consumer commission was pleased to direct substitute service of notices to you by way of publication in this newspaper.

Take notice that in the above proceedings you are hereby directed to appear before the HONOURABLE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION-II AT VISAKHAPATNAM on **17-03-2025 at 10.30 A.M** either in person or through an Advocate failing which the hearing will take place in your absence.
(By order of the Hon'ble Court)
P.BOOTH TUCKER
Advocate, Visakhapatnam
Cell : 98661 27770